పెళ్ళి కేసు

పెళ్ళి వైభవంగా జరుగుతోంది.

పెళ్ళికొడుకు గోపాలం లేచాడు. మంగళ సూత్రం కట్టాడు.

పెళ్ళికూతురు, మెళ్లో కట్టించుకొంది మంగళసూత్రం, సిగ్గుతో.

తలంబ్రాలహడావుడికూడాఅయిపోయింది.

నీళ బిందె ఒకటి పెళ్ళికొడుక్కీ పెళ్ళి కూతురుకీ మధ్యపెట్టారు. అందులో వేళా రొక బంగారం ఉంగరం.

"రెడీ...వన్...టూ...త్రీ" అన్నా రెవరో.

ఒక మొగ చెయ్యి, గాజుల చెయ్యి, బిందెలో దూరాయి జంటగా పోటీలు పడుతూ.

వేసిన తక్షణం మొగచెయ్యి పైకివచ్చింది ఉంగరంతో.

గాజుల చెయ్యి వెతికిన ఉంగరంతో అలాగే ఉండిపోయింది. (సగం ఆశ్చ ర్యంతో.)

పెళ్ళికూతురు ప్రతిఘటించింది. మొహం జేవురించింది. కోపంతో, అసూయతో, "మోసానికి ప్రతిక్రియ చేయా"లనుకొంది.

మళ్ళీ వేళారు ఉంగారాన్ని బిందెలో.

పెళ్ళికొడుకు బిందెలో చెయ్యిపెట్టాడు ఈసారి జంకుతూ.

అంతే! తెలుకొటులా గాతిగా ఒక్క గిల్లుగిల్లి బయటికొచ్చింది గాజుల చెయ్యి వెనుకటి ఉంగరంతో.

"అయ్యా బాబోయ్" అనబోయి నోరు మూసుకున్నాడు పెళ్ళికొడుకు.

అక్కడికా తంతు ముగిసింది.

* * *

దివాకర్ల భగీరథరావు

హీరో గోపాలం (ఇంట్లోని వారందరూ "గోపీ" అని పిలుస్తారు. స్నేహితులంతా "గోప్" అంటారు ముద్దుగా.) ఆలోచిం చాడు. ఆలోచిస్తూనే ఉన్నాడు. కనికొడు ప్రతిక్రియ చెయ్యాలని ఆలోచించాడు. చించాడు పిచ్చి ఊహలు రాసిన కాగితాలు. ఆలోచించాడు రాత్రింబవళ్లు కూచుని.

తట్టిందో ఆలోచన. పట్టాడు కలాన్ని. పెట్టాడు దాన్ని కాయితం మీద. కలం పడుస్తోంది జోరుగా. లిఖించాడు ఉత (చిత్త)రం.

చదువుకున్నాడు మళ్ళీ దాన్ని.

అప్రియమైన రాధకి,

నువ్వేమనుకొంటున్నావో కాని... నువ్వంటే నాకేమీ ఇష్టం లేదు. పెళ్ళి లో నే అంత గాతిగా...మా యా కళిలాగ గిల్లా వే. ఇంక పెళ్ళయితే ఇంకెంత గట్టిగా గిల్లి నా వళ్లంతా తూట్లు పొడుస్తావో. ఇంతకీ నిన్నని ఏం లాభంలే. అంతా మా "వాళ్లు" చేసిన తెలివితక్కువ పనికి. నా మతి మండిపోయి నిన్ను చేసి కొన్నాను. పైడాబులకి అందంగా ఉన్నా పనికొని లేకపోతే నిన్ను చేసికొనేవాణ్ణి కాను. తెలుసా? ఇంతకీ ఇదంతా ఏమి టంటావు? నా రా(ధ)త! నా రాతకొద్దీ దొరికావు కోతి పెళ్లానివి. ఇప్పుడే చెప్పే స్తున్నా [రాస్తున్నాననుకో.] ఇకమీద నీకూ నాకూ ఏ సంబంధంలేదు. ఇదే రిజిస్టర్ నోటీసనుకో. [రిజిస్టర్ చేయిస్తున్నా.] ఇక మీద నీవు కాని, నీ తరపువాళ్లు కాని చేసే సివిలు, క్రిమినలు చర్యలకి నే నెంతమాత్రం బాధ్యుణ్ణి కాదు.

ఇప్పుడు మెక్లీన్సు

యింతకు ముందుకంటె పళ్లను తెల్లగా శుభ్రపరుచును

గొప్పవార్త! మీ పళ్లు ఇంతకుముందు కన్న శుభ్రముగాను, తెల్లగాను చేయుటకు మెక్లీన్సులో క్రొత్త పదార్థము చేర్పబడినది. అంటే ఇంకా ఆరోగ్యవంతముగ కూడ చేయబడ్డది. మెక్లీన్సువాడి మీ పళ్లు ఎంత తెల్లబడ్డవో చూచుకొనుడు.

మెక్లీన్సుతో తెలుపుచేయబడిన పళ్లు

చాలా ఆరోగ్యవంతమైనవి - దంతక్షయము నుండి సురక్షితము

మీపళ్లను మెక్లీన్సుతో తోముకొండి. మొదట చల్లగాను, ఆనందదాయకమైన మవానన మీదుదవిచూచెదరు తరువాత మీ పళ్లు ఎంత తెల్లగానున్నవో చూడండి. దీనివల్ల మీ పళ్లు పూర్తిగా శుభ్రపరినవన్న సంగతి తెలుపుటి అవుతుంది.

మీ పళ్లు మీద ఏర్పడు ఊరుపొరలో "లైపాయిడ్స్" అను పదార్థము ఉంటుంది. ఈ 'లైపాయిడ్స్' ఎప్పటికప్పుడు తీసివేయక పోయిన, దీనిలోని ఆమ్లములు పళ్ల మీద ఉండే ఎనామిల్‌ను తినివేసి క్షీణదశ మొదలుపెట్టించును "లైపాయిడ్స్‌ను" తప్పక కరిగించివేయాలి, మెక్లీన్సులో ఉండే ప్రత్యేక "లైపాయిడ్-సాల్వెంటు" 'లైపాయిడ్స్'ను బహునుద్రితముగాను... మరక్షితముగాను... శీఘ్రముగాను తొలగించును. అదే పళ్లక్షీణతను అరికట్టుటకు అత్యంత ప్రధానమైనది.

మెక్లీన్సు పెరాక్సైడు టూత్‌పేస్టునే ప్రతి దినము ఉదయము, రాత్రివాడి శుభ్రమైన ఆరోగ్యవంతమైన తెల్లని పళ్లను కలిగి యుండండి.



మెక్లీన్సు పళ్లను అతిశుభ్రముగా పరిశుభ్రపరుచును.

MTY 43 TEL

ప్రతిక్రియ

ఇంతే,
ఇంక నీకు మొరుడుకొని,
గోవ్ ఉరఫ్ గోపాలం.

చదివి, బావుందనుకున్నాడు మనస్సులో. ఇంకోటేదో బావున్నట్లనిపించింది ఆ మనస్సులోనే. అదే...అదే...రాధ మొహం. రాధ లేకపోతే ఎలా! రాధకీ తనకీ పుట్టబోయే "బుడుగు" సంగతేమిటి? పెళ్లియే ముందరే అనుకొన్నాడు. ఇంచక్కా తనకి "బుడుగు" లాంటికొడుకు పుడతాడని. పేర్ల కాంబినేషన్ కూడా చక్కగా కుదిరిందని.

అంతే!

బుడుగుకోసమైనా తనకీ రాధకీ సంబంధం ఉండాలి అనుకొని చింపేశాడు ఉత్తరాన్ని.

ఇంక అదే ఆలోచన. ప్రతిక్రియ గురించి.

తక్కున ఒక అయిడియా మెరిసింది మనస్సులో!

సరే ననుకొన్నాడు. ఝామ్మని జట కాలో వెళ్లిపోయాడు ఊరంతా చుట్టి రావటానికి.

శోభనం!

శోభనంగదిలో మంచంమీద కూచున్నాడు గోపాలం. సరిగా పదిగంటలకి గదిలో ప్రవేశించింది రాధ. గోపాలం కుండె ఒకసారి ఆగిపోయి మళ్లీ కొట్టుకోడం మొదలెట్టింది స్పీడుగా. గోపాలం లేచివెళ్లి తలుపేసేశాడు.

మంచంమీద కూర్చుని మొదలెట్టాడు సంభాషణ.

"రాధ! [తా!]" అని పిలిచాడు గోముగా.

ఉలకలేదు పలకలేదు పంచదార చిలకలా.

మళ్లీ పిలిచాడు. ఊహుఁ.

ఇది పనికాదనుకొని లేచివెళ్లి చెయ్యి పట్టుకొని లాక్కొచ్చి మంచంమీద కూచోపెట్టుకున్నాడు పక్కని.

"నా రాధవికదూ నువ్వు" అన్నాడు మెల్లిగా.

అవునని తలూపింది రాధ.

"మనిద్దరం భార్యాభర్తలం కదూ!"

అవునన్నట్లు తలూపింది రాధ.

"మనిద్దరం చేతులు కలుపుకొని హాయిగా అలా అలా స్వర్గసీమలో విహరిస్తాంగదూ!"

అవునన్నట్లు మళ్లీ తలూపింది రాధ.

"అయితే మనిద్దరం ఇలా చేతులు కలుపుకొని..." అంటూ గోపాలం రాధచేతులు రెండూ పట్టుకొని నాలుగుసార్లు ఊగించి, రాధ ఎడంచేతిమీద తన కుడిచేత్తో గిల్లేశాడు గాఢంగా.

అంతే! ఇంకేముంది. కథ అయిపోయింది.

★